



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 11, మే, 2025


# హస్తం గూటిలో అసంతృప్తి జ్వాలలు

- ఎమ్మెల్యే తీరుపై తీరం దాటిన అసంతృప్తి
- గులాబీ నేతలతోనే అంటకాగుతారా?
- సవతి ప్రేమ సబబేనా?
- ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు
- రాబోయే ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరిక

వివరాలు 2 లో..





చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు రగులుకున్నాయి.మంత్రి పొంగులేటి చర్ల మండల పర్యటన అనంతరం ఆ జ్వాలలు భగ్గుమన్నాయి. సీనియర్ నాయకులను తోసిరాజని వలస నాయకులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపిస్తూ భవిష్యత్ కార్యాచరణను చర్చించడానికి పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి తమ అసంతృప్తిని వెళ్లగక్కారు.తాతలకాలం నాటి నుండి కాంగ్రెస్ జెండానే నమ్ముకున్న కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల మనుగడకు ప్రస్తుతం చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో చుక్కెదురవుతుందని,గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుండి వలస వచ్చి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారికే ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఎప్పటినుండో కాంగ్రెస్ ను నమ్ముకున్న నాయకులు మండిపడ్డారు. పార్టీలో చిన్న పెద్ద అనే తారతమ్యం చూపకుండా అందరినీ కలుపుకు పోవలసిన ఎమ్మెల్యే కేవలం వలస నాయకులనే ఎంటర్ టైన్ చేస్తూ తమను పట్టించుకోవడం లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాపోయారు.



# పథకాలు ప్రజలకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ప్రభుత్వ ఫలాలు పేదలకు అందేలా చూడాలి: పొంగులేటి
- విద్యుత్ సబ్ స్టేషన్ల భూమిపూజ చేసిన మంత్రులు







అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట నియోజకవర్గంలో సుమారు 37.64 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33కెవి విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. శనివారం స్థానిక పామాయిల్ కర్మాగార ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శంకుస్థాపన అనంతరం ప్రత్యేక సభ నిర్వహించి మంత్రులు మాట్లాడారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం జిల్లా అధికారులతో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి ,అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2వ పేజీలో...



# మూడు రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల....

మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం, సూర్యా బ్యూరో : మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచు కొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 2లో

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

6లో



# హస్తం గూటిలో అసంతృప్తి జ్వాలలు

మొదటి పేజీ తరువాయి

అధికారంలో ఉన్నా లేకపోయినా హస్తమే తమకు అభయ హస్తంగా భావించి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్నామని, ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ.....అధికారం ఎక్కడుంటే అక్కడ చేరే నాయకులకే భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేవలం తమ స్వలాభం కోసమే ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరిన వారితో అంటకాగుతూ సిసలైన కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యే సవతి ప్రేమ చూపిస్తున్నారని పాత కాంగ్రెస్ నాయకులు బాహాటంగానే చెప్పారు.పదవుల కోసం ఆశపడకుండా పార్టీ కోసం పనిచేయడమే తాము చేసిన నేరమా అంటూ ప్రశ్నించారు. సంక్షేమ పథకాలలో సైతం వలస నాయకుల హవానే నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందకుండా వలస నాయకులు మోకాలడ్డి అనర్హులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే అండ చూసుకునే ఇలాంటి అవినీతి పనులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇలాంటి ఒంటెద్దు పోకడలు మానుకోకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఘోర పరాజయం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడుతూ పదవులను తృణప్రాయంగా త్యజించి మండలంలోని ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన లీడర్లు ప్రస్తుతం క్యాడర్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సతమతమవుతున్నామని ఎమ్మెల్యే తీరుతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### ఇందిరమ్మ కమిటీల్లో వలస నాయకుల హవా?

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేయడానికి స్థానికంగా ఏర్పాటు చేసిన కమిటీలలో పాత కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా వలస నాయకుల అనుచరులనే నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. కమిటీల్లో నియమితులైన కొందరు చోటా నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులే ఆరోపించడం పట్ల అసలైన అర్హుల్లో అయోమయం నెలకొంటుంది. ఇందిరమ్మ ఇళ్ళకు 50 వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాటలకు బలం చేకూరుస్తున్నాయి. సర్వే జాబితాలను కూడా వలస నాయకులు, వారి అనుచరులు తారుమారు చేస్తున్నారని, రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిని కూడా లోన్లు ఇప్పిస్తామని ప్రలోభ పెట్టి డబ్బులు దండుకుంటున్నారని ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని సీనియర్ నాయకులు అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యే వెంకట్రావు పాత కాంగ్రెస్ నాయకులను కలుపుకుపోకుండా కేవలం వలస నాయకులనే అంటిపెట్టుకుని ఉంటే తాము సహించబోమని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ ను కలిసి వారికి తమ ఆవేదనను తెలుపుతామని అన్నారు. ఎమ్మెల్యే తీరు మార్చుకుని పార్టీలో ఉన్న అందరినీ సమ దృష్టితో చూడాలని లేదంటే భంగపాటు తప్పదని హెచ్చరించారు.

### మంత్రి పర్యటనలో మమ్మల్ని పట్టించుకోలేదు.. బండారు రామకృష్ణ



గత బుధవారం చర్ల మండలంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించినప్పుడు మమ్మల్ని అస్సలు పట్టించుకోలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ పేర్కొన్నారు. సీనియర్ నాయకులను మంత్రికి పరిచయం చేయవలసిన ఎమ్మెల్యే నిన్నగాక మొన్న పార్టీలో చేరినివారిని పరిచయం చేసి మమ్మల్ని పట్టించుకోలేదు.పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమమైనా విజయవంతం చేసేందుకు మా శాయశక్తులా కృషి చేస్తాము.కష్టపడే నాయకులను కార్యకర్తలను గుర్తించకపోతే ఎలా? మేమేమీ పదవులను ఆశించడం లేదు కాంట్రాక్టుల కోసం వెంపర్లాడటం లేదు.నిస్వార్ధంగా పార్టీ కోసం పాటుపడే వారిని కలుపుకుపోకపోతే భవిష్యత్తులో తీవ్ర నష్టం జరుగుతుంది.కార్యకర్తలకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నాము.

### ఎమ్మెల్యే కేవలం బిఆర్ఎస్ నాయకులనే కలుస్తున్నారు : జవ్వాది రవి కుమార్



భద్రాచలం ఎమ్మెల్యే చర్ల పర్యటనకు వచ్చినప్పుడు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జవ్వాది రవి కుమార్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుల ఇళ్ళకు వెళ్తూ కాంగ్రెస్ నాయకులను పట్టించుకోవడం లేదు.మంత్రి పర్యటనలో కూడా పాత కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే విస్మరించి కనీసం ఆయనకు పరిచయం కూడా చేయలేదు.ఇందిరమ్మ కమిటీల్లో మండల పార్టీ ఖరారు చేసిన జాబితాలను వలస నాయకుల ప్రోద్బలంతో ఎమ్మెల్యే మార్చారని తమకు సమాచారం ఉందన్నారు.ఏ కార్యక్రమం జరిగినా ఫ్లెక్సీల ఏర్పాటు మొదలుకొని జనసమీకరణ మొదలగు పనులు భుజస్కంధాలపై వేసుకుని కార్యక్రమం విజయవంతం చేసేందుకు పాటుపడే సీనియర్ నాయకులను,కార్యకర్తలను ఎమ్మెల్యే అస్సలు పట్టించుకోకపోవడం బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంటున్నారు.

# మూడు రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల





మొదటి పేజీ తరువాయి

రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పథకాలు ప్రజలకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు కమలాపురం సబ్, అంకంపాలెం లో 130 కె వి సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తే అశ్వరావుపేట నియోజకవర్గంలో విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలం కూడా ఉన్నదని అధికారులు వివరించారు దానికి గాను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించి వెంటనే సబ్ స్టేషన్ల ఏర్పాటు మరియు అశ్వరావుపేట నియోజకవర్గం లో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎండీని ఆదేశించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గిరిజనులు అధికంగా నివసించే ఈ అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దానిని అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి తీసుకు వెళ్ళగలిగితే ప్రభుత్వం విజయం సాధించినట్టే అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎటువంటి మొహమాటలు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడున్నర కోట్ల మంది ప్రజలకు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిందని వాళ్ల నమ్మకాన్ని వాళ్ళ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఉద్యోగస్తుల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆలోచనలో ఉందని, ఉద్యోగస్తుల సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అధికారుల భాగస్వామ్యంతోనే పాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు అందించ లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుంది కాబట్టి బలమైన ప్రజాస్వామ్య రాష్ట్రంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా దేశంలోనే రైజింగ్ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ మోడల్ గా ఈరోజు దేశం మన వైపు చూస్తున్న క్రమంలో ప్రభుత్వంతో పాటు అధికారుల కు కూడా విజయాలలో భాగస్వామ్యం ఉంటుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయింది కానీ ఇంకా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం యొక్క ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదని, రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనను సామాన్య ప్రజలకు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేయడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ సంబంధించి ఏవైతే గతంలో డ్యామేజ్ అయిన ట్యాంకులు మరియు నూతనంగా మంజూరైన పనులు ఈ సీజన్లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో గిరిజన ప్రాంతంలో వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు ఐటిడిఏ మూడు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సన్న బియ్యం పథకం అమలులో భాగంగా అర్హులైన వాళ్లకి ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఇంకా మిగిలిన వారిని కూడా గుర్తించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం లో భాగంగా నియోజకవర్గానికి 4500 మందికి ఒక్కొక్కరికి 5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మరియు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తారని, ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లే ప్రధానమైన పాత్ర అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగస్తులపైనే ఉందని మంత్రి తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధికారులు స్థానిక శాసనసభ్యుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

## బూర్గంపాడు తహశీల్దార్‌గా జి వివేక్



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – బూర్గంపాడు తహశీల్దారుగా జి. వివేక్ బాధ్యతలను చేపట్టారు. పాల్వంచ తహశీల్దార్ గా పనిచేస్తున్న జి.వివేక్ బదిలీలో భాగంగా బూర్గంపాడుకు తహశీల్దార్ గా నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన ముజాహిద్ కొత్తగూడెం కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు.

## ఇద్దరు వ్యక్తులపై.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు..

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ చిడెం రాధను సభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడి కులం పేరుతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. చర్ల మండల కేంద్రంలో చెందిన ఆర్ఎంపీ గా పని చేస్తున్న మంద రమేష్, గతంలో చర్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ఆళ్లపల్లి గుండాలకు బదిలీపై వెళ్లిన ఎం.డి పాషా పై భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు సీఐ రాజు వర్మ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు శనివారం వెల్లడించారు. వీరితోపాటు సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న కంగాల ఉమారాణిపై కూడా కేసు నమోదు అయినట్లు తెలిపారు.

## సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం..

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– నల్ల బంగారం వెలికితీస్తూ..శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. శనివారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం సంస్థ డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు, జీఎం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని, కార్మికులకు విధి నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సింగరేణికి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానిక జనరల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేయాలి

**కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**సి అండ్ ఎండీ , ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ కు మెమోరాండం**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ లో నూతనంగా విడుదల చేసిన సర్కులర్ లో సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసినవారే అర్హులుగా సర్కులర్ విడుదల చేయడమైనదని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తెలిపారు. దీనిలో భాగంగా సింగరేణి సంస్థలో స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీ చేయాలని కొత్తగూడెం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సింగరేణి సంస్థ సిఎన్ఎండి, ఎన్ బలరాం, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ లకు మెమోరాండం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలో నైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్కులర్లో పొందుపరిచారు. అండర్ గ్రౌండ్ లో పని చేయుచున్న జనరల్ అసిస్టెంట్లకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానికంగా అవకాశం ఇచ్చినచో వారు కుటుంబ సభ్యులతో ఉంటూ ఉత్పత్తి ఉత్పాదకత పెంచడంలో సఫలీకృతులవుతార న్నారు.తద్వారా ఎవరి ఏరియాలో పనిచేస్తున్న జనరల్ అసి స్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులు వారి ఏరియాలోని జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) గా కొనసాగే లాగా చూడాలని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా సీ అండ్ ఎండ్ ని కోరినట్లు తెలిపారు.

## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి





**ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి**

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు పరిశీలించిన ఎంపి**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న ఆలస్యంపై ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అయన ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ క్రమంలో అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, గుత్తేదారుకు ఫోన్ చేసి పనులు ఎంత వరకు పూర్తయ్యాయని, ఎందుకు పనులు ఆలస్యంగా నడుస్తున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని, కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి, శిరిడీకిప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న పనులను వీలైనంత త్వరలోనే పూర్తి చేసి స్టేషన్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డిఆర్‌యుసిసి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను రాజీవ్ యువ వికాసంతో ఆదుకోవాలి

**పథకాన్ని సివిల్ స్కోర్ తో సంబంధం వర్తింప చేయాలని**

**ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పత్తిపాటి మహేష్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – మహాలక్ష్మి పథకంతో తీవ్రంగా నష్టపోయిన ఆటో కార్మికులను రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర సమితి సభ్యులు పత్తిపాటి మహేష్ కోరారు.పాపకొల్లు ఆటో అడ్డా వద్ద జరిగిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఆటో కార్మికులను ఎంపిక చేయాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు.తమ కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవని, ఆర్థికంగా ఆటో కార్మికుల కుటుంబాలు చితికిపోయాయన్నారు.సిబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయడం వలన ఆటో కార్మికులు నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు విధించకుండా రాజీవ్ యువ వికాసం పథకానికి ఆటో కార్మికులను అర్హులుగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, అడ్డా ప్రెసిడెంట్ పానుగంటి మహేష్, కృష్ణా, రమణయ్య, శివ, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు అన్యాయం చేస్తే పోరాటం తప్పదు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులకు అన్యాయం జరిగితే పోరాటానికి సిద్ధమని సిఐటియు నాయకులు పామర్ బాలాజీ హెచ్చరించారు. చర్ల మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారు అనే సమాచారం తమ వద్ద ఉందన్నారు. గ్రామసభల ద్వారా ఎంపికైన లబ్ధిదారుల జాబితాను పక్కనపెట్టి స్వార్థపరులైన కొందరు నాయకుల ఒత్తిడితో అధికారులు అర్హులైన పేదలకు అన్యాయం చేశారని ఆరోపించారు. మండల కేంద్రంతో సహా అన్ని గ్రామాలలోని అర్హత కలిగిన పేద ప్రజలకు స్థానం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులను వెంటబెట్టుకొని అధికారులు సర్వేలు నిర్వహించవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సర్వే చేయడానికి వచ్చిన ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులతో లాలూచీపడి అర్హత లేని వారికి ఇల్లు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఈ కేటాయింపులో భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయని డబ్బులు ఇవ్వలేని పేదవారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజా పాలన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితాలో పూరి గుడిసెలలో ఉండే ఆటో కార్మికులను విస్మరించారని, గత జాబితాలో వచ్చిన పేర్లను సైతం కొంతమంది నాయకులు తమ స్వలాభాల కోసం తొలగించి వారికి నచ్చిన, డబ్బులు ఇచ్చిన అనర్హుల పేర్లను చేర్చి పేదలకు అన్యాయం చేశారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని అర్హులైన పేద ప్రజలకు న్యాయం చేయకపోతే ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల నాయకులు రాచకొండ సంజీవరావు, గోలి వినయ్, కోడిరెక్కల వెంకట్రావు, కొంగ రాజు, ముకుందం, రాము, సిద్ధు, మహేష్, అర్జున్, సాయి పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కొత్తగూడెం డిటి మహేష్

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొత్తగూడెం డిప్యూటీ తహశీల్దార్ మహేష్ సందర్శించారు.అకాల వర్షాలకు ఐకెపి సెంటర్లో ఆరబెట్టిన వడ్లు తడిసిపోతున్నాయని పత్రికల్లో వార్తా కథనాలకు జిల్లా అధికారుల సూచనల మేరకు సందర్శించడం జరిగిందని డిటి మహేష్ తెలిపారు.ఐకెపి సెంటర్ లో వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ రమణారెడ్డి,రైతులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్‌లు అత్యంత ప్రమాదకరం





### ఈనెల 20 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

### సిఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, భూక్యా రమేష్

### వివిధ కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ విస్తృత ప్రచారం

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రజ లంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న భూక్యా రమేష్ పిలుపునిచ్చారు.కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్, పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశంలో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందన్నారు.దేశం లో పెరుగుతున్నఅసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి, బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు. 2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని, మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతీకరణ కి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర,బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు,ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయన్నారు.ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు.రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు, ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు.సామాజిక భద్రత అన్నా ఏపీ ఎఫ్ ,ఈఎస్ఐ ,గ్రాట్యూటీ చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని,ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు.లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అంద గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి, కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని, సమ్మె లకి ప్రేరేపించినా,సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలో శిక్షలు ఉంటాయని పొందుపరచారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే సమ్మె జరుగుతున్నదని అన్నారు.ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, నాగకృష్ణ, రామకృష్ణ, రాజేష్, మున్సిపాలిటీ కార్మికులు, హైర్ బస్సులు, పెట్రోల్ బంకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో కార్మికులు, షాప్ ఎంప్లాయిస్ కార్మికులు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో శనీశ్వరునికి తైలాభిషేకం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని



కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశముల మేరకు ఆపరేషన్ సింధూర్లో భారత సైనికులు విజయవంతం కావాలని కాంక్షిస్తూ పెద్దమ్మ తల్లి సన్నిధిలో సకల జనుల సంక్షేమం సంకల్పంతో సంపూర్ణ భగవద్గీత పారాయణ (18 అధ్యాయాలు, 700 శ్లోకాలను ధనియాకుల మానస, బండారి ఆశ, పసుమర్తి శిల్పా, సంకా స్వాతి, కృష్ణవేణి శనివారం పారాయణం చేసారు. శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### ఈ నెల 12 న దేవాలయంలో చండీహోమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" ఈనెల : 12వ తేదీన జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516 లు చెల్లించి టికెట్ పొంది, గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని తెలిపారు.



# మాతంగి సంతోష్‌కు దళిత రత్న అవార్డు

**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగా దళితరత్న అవార్డుకు మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్ మాదిగ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా శుక్రవారం హైదరాబాదులో మాతంగి సంతోష్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో



తమ వంతు పాత్ర పోషించిన మాతంగి సంతోష్ కు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత సంతోష్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దళితులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో వారు ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 20న జరిగే సమ్మెను వ్యతిరేకించండి

### ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మాధవ నాయక్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 20న సింగరేణి వ్యాప్తంగా జరిగే సమ్మెను వ్యతిరేకించాలని, జాతీయ కార్మిక సంఘాల ఉనికి కోసం నిర్వహించే సమ్మె అని ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెంలోని బిఎంఎస్ భవనంలో జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మాధవ నాయక్ మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, పాకిస్తాన్ తో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రంగా పోరాడుతోందన్నారు. ఇటీవలి కాలంలో మెడికల్, భద్రతా అత్యవసర పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 20వ తేదిన సమ్మెకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యంగా, శోచనీయంగా ఉందన్నారు.రాజకీయాలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు పలుకుతున్న సందర్భంలో, కొన్ని కార్మిక సంఘాలు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ సమ్మెను ప్రేరేపించడం సమంజసం కాదన్నారు.కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశానికి అండగా ఉండేలా, మరింత బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో సమ్మెకు పిలుపు ఇవ్వడం జాతీయ ఐక్యతను దెబ్బతీయగల ప్రమాదాన్ని కలిగిస్తుందన్నారు.ఈ సమ్మెను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకుని కార్మికుల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో టివిస్ పవన్ కుమార్, రామ్ సింగ్, మొగిలి పాక రవి, ఉట్ల గణేష్, నాగ ప్రసాద్, యం . శ్రీనివాస్, జి వెంకటరెడ్డి, ఏ వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రవణ్ కుమార్, శివకుమార్ తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవన యాత్ర ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతుగా ర్యాలీ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఆరోగ్య జీవన యాత్ర వాకర్ సభ్యుల ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించారు.యుద్ధంలో అమరులైన సైనికులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సాయిబాబా ఆలయం వరకు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ డౌన్ అంటూ నినాదాలు




చేసారు.యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ కు దీటైన జవాబు ఇచ్చిందని,పెహల్ గామ్ ఘటనలో అమాయకులను బలిగొన్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకుందన్నారు.ప్రాణాలకు తెగించి విరోచితంగా పోరాడిన సైనికులకు మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ క్లబ్,ఆరోగ్య జీవనయాత్ర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని భారత సైన్యానికి సంఘీభావం తెలిపారు.

## జవాన్‌కి నివాళులర్పించిన వేముల నరేష్ బాబు..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).–** ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన జవాన్ కి కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు నివాళు లర్పించారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో స్కాట్స్ గైడ్స్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన సెంటర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు జాతీయ జెండాతో ర్యాలీ, మాక్ డ్రిల్ నిర్వహిస్తూ, సైన్యానికి సంఘీభావంగా జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు దేశం కోసం సైనికులు అందిస్తున్న సేవలు గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా స్కాట్ కమిషనర్ మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, గంగాధర్ రావు, ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు వేముల రమణ, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామిని దర్శించుకున్న జడ్జ్ బత్తుల రామారావు దంపతులు

### –ఆలయంలో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామంలో పాలగుట్టపై స్వయంభుగా వెలసిన రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామివారిని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు,వరుణ్ కుమార్ సివిల్ జడ్జ్ రామారావు దంపతులకు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. జడ్జ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతాన వేణుగోపాలస్వామి కమిటీ సభ్యులు మిర్యాల రమేష్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టిని సన్మానించి కాంగ్రెస్ జిల్లా నాయకులు వేముల రమణ



**అన్నపురెడ్డిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామీణ ప్రాంతాలకు నాణ్య మైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పని చేయడం చాల సంతో షంగా వుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేముల రమణ అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో అచ్యుతాపురం, తిరుమలకుంట, కావడిగుండ్ల, పార్కలగండి గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవ ఆవిష్కరణ సంద ర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నారంవా రిగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహిస్తుండటంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విచ్చేయడంతో ఆయనను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రమణ కలసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మంత్రులును కూడా కలసి అన్నపురెడ్డిపల్లి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వ శాంతి కోసం , సనాతన ధర్మ పరిరక్షణ కోసం , భారత దేశ సర్వ సైనిక విజయ ప్రాప్యర్థం

### –650 మంది భక్తులచే 108సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:** కే సీ దాస్ స్మారక సేవా సంస్థ మరియు హైదరాబాద్ కు ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ అయిన సనాతన ధర్మ వారధి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీ రామ చంద్రమూర్తి నిర్దేశంలో విశ్వ శాంతి కోసం , సనాతన ధర్మ పరిరక్షణ కోసం , భారత దేశ సర్వ సైనిక విజయ ప్రాప్యర్థం తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా శనివారం వైరా రోడ్డు నందు గల కోణార్క్ ఏసి ఫంక్షన్ హాల్ లో సుమారు 650 మంది భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం 108 సార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగినది . ఈ కార్యక్రమం సనాతన ధర్మ వారధి సంస్థ ఆధ్వర్యంలో మరియు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల సహకారంతో అత్యంత అద్భుతంగా నిర్వహిం చారు . ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ వారిధి సంస్థ ప్రతినిధులు డా. గోటేటి శశి కిరణ్ , డా. పసుమర్తి శ్రీనివాస్ , శివరాజు వెంకట సత్యనారాయణ , కందిబండ రమా మనోహర్ రావు , కందిబండ ప్రసా ద్ మరియు ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు దమ్మాలపాటి సుధాకర్ , ఖమ్మం సత్యసాయి సంస్థ కన్వీనర్ ఆలస్యం నరసింహారావు , గన్నవరపు ఆదినారాయణ , కోణార్క్ రెస్టారెంట్ అధి నేత శ్రీ ప్రతాపని నరసింహా రావు శైలజ దంపతులు , శ్రీ సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు , ప్రముఖులు దేవకి వాసుదేవరావు దంపతులు, బోనాల రామకృష్ణ, వేములపల్లి వెంకటేశ్వం రావు , ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ , ఖమ్మం ఎసిపి మహమూద్ , ఖమ్మం నగరం ట్రాఫిక్ సిఐలు సాంబశివ రావు , శేరి రాము పాల్గొన్నారు.

---

## త్రీటౌన్ ప్రాంతంలో చలివేంద్రాలను ప్రారంభించిన దేవకీ వాసుదేవరావు దంపతులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల వ్యవసాయ మార్కెట్ వద్ద మరియు 33 వ డివిజన్ గాంధీ నగర్ లో స్వర్గీయ శ్రీ మువ్వల తులసి దాస్ జ్ఞాపకార్థం దేవకీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది . దానితోపాటు మజ్జిగ పంపిణీ కూడా చేయడం ఏర్పాటు చేయడం జరిగింది . దేవకి ఫౌండేషన్ అధినేత శ్రీ దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ మువ్వల తులసీదాసు అకాల మరణం వ్యాపార వర్గాలలో మరియు ఖమ్మం జిల్లాలో ఒక దురదృష్టకరమైన సంఘటన అని తెలియజేయడం జరిగింది . ఆ రోజు నుండి వారికి తోచిన విధంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద జరిగింది . మువ్వల తులసీదాసు గతంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజల సమస్యలను తీర్చడంలో మరియు ఆర్యవైశ్య సంఘంలో కూడా ప్రముఖ పాత్రను పోషిస్తూ వ్యాపార సంఘంలో ఉన్నటువంటి సమస్యలను తీరుస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో వారి యొక్క పాత్రను పోషించడం జరిగింది . వారి యొక్క అకాల మరణం ఆర్యవైశ్యులను మరియు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రజలను కలచివేసింది . వారి యొక్క జ్ఞాపకాలను ఖమ్మం జిల్లా ప్రజలు ఇంకా మరిచిపోలేదు . వారి యొక్క సేవ గుణాన్ని అదేవిధంగా కొనసాగేలా వారి యొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ వేసవికాలంలో ప్రజలకు ఎంతో కొంత సహాయం జరగాలని తీవ్రంగా ఉన్నటువంటి ఎండల నుండి ప్రజల యొక్క దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను దేవకి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దేవకీ వాసుదేవరావు దంపతులు ప్రజలకు పుస్తకాల పంపిణీ మరియు గతంలో ఖమ్మంలో మున్నేరు వరదలు సంభవించినప్పుడు తమ వంతుగా అనేక నిత్యావసర వస్తువులు మరియు దుప్పట్ల పంపిణీ దేవకి ఫౌండేషన్ ద్వారా అందచేయడం జరిగింది . అంతేకాకుండా వారు ముమ్మందు రాబోయే రోజుల్లో కూడా వారి వంతుగా అనేక సేవా కార్యక్రమాలను ప్రజల కొరకు చేస్తానని తెలియజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకున్నటువంటి వారి యొక్క మిత్రబృందం మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు వారు ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని వారికి భగవంతుడు అందుకు కావాల్సిన ఆర్థిక శక్తిని మరియు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ వారు ముమ్మందు అనేక సేవా కార్యక్రమాలను చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకోవటం జరిగింది .

---

## కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

### –కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు





**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం కొత్తగూడెం నియోజకవ ర్గంలో ముమ్మరంగా పర్యటించారు. 16వ డివిజన్ లో పాల సత్య నారాయణ రెడ్డి నానమ్మను పరామర్శి ంచారు. ఇటీవల అస్వస్థతకు గురైన మాజీ జడ్పీటీసీ పరం జ్యోతిరావును పరామర్శించారు. చుంచుపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు అండగా ఉంటానని అభయమిచ్చారు. బాబు క్యాంప్ కాలనీలో గొల్ల శ్రీను నివాసం వద్ద, సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో నాగార్జున నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

-తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.
-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
-బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.







**ఖమ్మం (సూర్య బ్యూరో):/బోనకల్, మే-10**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిరునోముల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 85, మోటమర్రి గ్రామ రెవెన్యూ సదస్సులో 160 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ అంటే గుత్తా.. గుత్తా.. అంటే సమాజసేవ

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



మే 10 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామ వాస్తవ్యులు గుత్తా వెంకటేశ్వర్లు సేవలు కొనసాగుతున్నాయి గత 8 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ చిమ్మపూడి గ్రామంలో ఎటువంటి సహాయానికైనా ముందుండే గుత్తా వెంకటేశ్వర్లు రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఈ మధ్యనే స్వర్గస్తులైన పోతం నారాయణమ్మ కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా 50 కేజీలు బియ్యాన్ని అందించిన ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నారాయణమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు సమాజ సేవకు ఎప్పుడు ముందుండే గుత్తా సేవలను చిమ్మపూడి గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది

# నూతన వధువరులకు పొంగులేటి శ్రీనన్న కానుక

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధువరులకు శ్రీనన్న కానుక ను అందించారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామంలో శనివారం వివాహం చేసుకుంటున్న నాగరాజు-మమత నూతన వధువరులను మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా పట్టు వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, గ్రామ కమిటి అధ్యక్షుడు కొచ్చేర్ల శ్రీనివాసరావు, నాయకులు కొమ్మినేని శ్రీదేవి,పాకనాటి కన్నారెడ్డి, మేకల అర్జున్,వెంకటరెడ్డి, పగడాల సైదులు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



ప్రతి రెండు సంవత్సంములకు ఒక్కసారి జరిగే నూతన కమిటీలఎన్నికల్లో భాగంగా వైరా మండల పరిధిలోగల నార పనిపల్లి గరికపాడు గొల్లె పాడు, ముసలమడుగు, గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు మరియు కమిటీ సభ్యులు ఎన్నుకొన్న సందర్భంగా ఈరోజు వైరా మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు నూతన కార్యవర్గ కమిటీలు సన్నగా సమావేశాలు మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన నీ మేక కమిటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతి మరియు పరిశీలకుడు నీ మీద పడిన వాసిరెడ్డి రామనాథం సమక్షంలో వారికి అధికార పత్రాలను అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలు నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశించా మేరకు పరిచేకి లే నీ ముఖాలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని పార్టీ ఎల్లప్పుడు మరోదాని రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ వారికి సమస్త స్థానాన్ని కల్పిస్తుందని దేనికైనా ప్రతి ఒక్క కమిటీ సభ్యులు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పాటుపడి వచ్చేసాన స్థానిక ఎన్నికలకు తమ సృష్టితో చాటుకోవాలని అలాగే ఇటీవల ఇండియా పాకిస్తాన్ యుద్ధం మరణించిన భారత జవాన్లకు మౌనం పాటించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పట్టణ అధ్యక్షులు మరియు కార్యదర్శులు ప్రతీపు,పర్సా రామకృష్ణ సీనియర్ నాయకులు మోతుకూరి వెంకటేశ్వరావు, మందడపు మధుసూదన్ రావు, తెలుగుదేశం రైతు మండల నాయకులు అమరనేని వేణుగోపాలరావు, తెలుగుదేశం మహిళ మండలి నాయకులు స్రవంతి,మదినేని నారాయణ, కాంతారావు, రాము మురళి,మండల కార్యదర్శి కృష్ణయ్య, సూర్యదేవర వెంకటకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు వివిధ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుంది

-మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల కు వరంలాంటిదని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి సిఫారస్ తో అనేక మంది లబ్ధిదారులకు సహాయ నిధి అందుతుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందించే ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని అన్నారు. దశల వారీగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు,బొడ్డు బొందయ్య జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్,లక్కు ఏడుకొండలు,గురవయ్య,రమేష్,తేజవత్ శివాజీ పాల్గొన్నారు.


# బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నా క్లైంట్స్ అయిన(1) శ్రీమతి సిరిమామిళ్ల శిరీష, భర్త సిరిమామిళ్ల రాజశేఖర్ (2) శ్రీమతి మలిశెట్టి విజయ భర్త (లేటు) రవి కుమార్, ఇరువురి నివాసం ఇంటి నెంబర్7-16 మెయిన్ రోడ్డు పాత బస్టాండ్ సెంటర్ వైరా, ఖమ్మం జిల్లా, నా క్లయిన్ ట్స్ కు శ్రీ సాయి శ్రీనివాస సర్వీస్ స్టేషన్ (బంక్) కలదు, అట్టి బంకును12-05-2018 న రిజిస్ట్రేషన్ నెంబర్153/2021 గా రిజిస్టర్ చేయబడి ఉన్నది. ఇట్టి బంకు ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ యందుకలదు, అట్టి బంకు%నూ% హిందుస్థాన్ పెట్రోల్ బంక్ ఇది 4100 8412 నందు పై ఇరువురు భాగస్వామ్యులు కలిగియున్నారు, అట్టి పార్ట్నర్షిప్ ఫర్మ్ రిజిస్ట్రేషన్ ను రిజ ల్యూషన్ డీడ్ ద్వారా31-03-2025 న రద్దు పరచుకోవడం అయినది,

ఇట్లు,
కట్ల శ్రీకాంత్, LLB,
అడ్వకేట్ &నోటరీ,
HNO R7- 43వైరా ( V& M)
ఖమ్మం జిల్లా టీజీ
సెల్ 9866152336.

# సర్వ సైన్యాధ్యక్షులకు సలాం...

-భారత సైన్యం చూపు తున్న తెగువ దేశానికి గర్వకారణం..

-హైదరాబాద్లో ఆర్మీ లెఫ్ట్ నెంట్ కల్నల్ దీపక్ జోషిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్.పి.వి.సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి..

-ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల ఆర్.పి.వి.సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపుతున్న తెగువ మన దేశానికే గర్వకారణం అని, దేశ రక్షణ కోసం పోరాడుతున్న ప్రతి సైనికుడికి పలు విభాగాల సైన్యాధ్యక్షులకు మా సలాం అంటూ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు.. శుక్రవారం హైదరాబాద్ లోని ఆర్మీ క%శీ%టోన్మెంట్ ప్రాంతంలోని లెఫ్ట్ నె%శీ%ట్ కల్నల్ దీపక్ జోషిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపి భారతదేశాన్ని రక్షించడంలో, ప్రజల ప్రాణాలను కాపాడడంలో... తమ విభాగాల సైనికులు చూపుతున్న తెగువకు మా సలాంను ప్రతి ఒక్క సైనికుడికి తమరి ద్వారా చేర వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఎంతో ధైర్య సాహసాలతో తమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్థాన్ లో దాగివున్న ఉగ్ర మూకలపై రుద్ర తాండవ మాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హత మార్చారన్నారు. పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశా యని, మన భారత సైన్యం కంటి మీద కునుకు లేకుండా భారత దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ...భారత దేశ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న మీరు దైవ స్వరూపులని ఆయన అన్నారు..ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి మద్దతుగా విషెస్ చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. .ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ప్రతి సైనికుడికి తమరి ద్వారా ఆర్మీ , వాయు, జల విభాగ సైనికులకుఅభినందనలు తెలుపుతున్నామని



అన్నారు.. జై హింద్... జై భరత్.. అంటూ భారత సైన్యం పోరాట పటిమను కొనియా డారు.. అనంతరం లెఫ్ట్ నెంట్ కల్నల్ దీపక్ జోషి మాట్లాడుతూ...భారతదేశ భూభా గాన్ని , భారత ప్రజానీకాన్ని కాపాడటమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. దేశ రక్షణ కోసం పనిచేయడం పనిచేయడం గర్వంగా ఉందన్నారు.. శత్రు దేశ సైనికులను వెంబడి ంచి మట్టు పెట్టడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైఫిల్ షూటర్ మారియాను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ అలి వెంట నాయకులు కలీం, మారియా పేరెంట్స్ ఖదీర్ తదితరులున్నారు..

## క్యాన్సర్ బాధితురాలిని పరామర్శించి ఆర్థిక సహాయం

-అందజేసిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ ,ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల.నాగమణి ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ లోని ఏం ఎన్ జె హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపా యలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,సంగయ్య,ఉపేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా నూతన ఎస్సైగా పి. రామారావు బాధ్యతలు స్వీకరణ




**వైరాసూర్యమేజర్ న్యూస్:–**

వైరా ఎస్సైగా విధులు నిర్వహి ంచిన వంశీకృష్ణ భాగ్యరాజు బదిలీ అయ్యారు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం టాస్క్ ఫోర్స్ లో పనిచేసిన పి. రామారావుని వైరా ఎస్సైగా సిపి నియమించారు వెంటనే ఆయన శనివారం బాధ్యతలుస్వీకరించారు. ఆయన గతంలో కారేపల్లి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. బదిలీపై వెళ్ళిన ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పనిచేసిన కాలంలో వైరాలో రాత్రిపూటదొంగతనాలు కాకుండా పట్టపగలు దొంగతనాలు జరిగాయని అరికట్టడంలో ఎస్సై విఫలమయ్యాడని మండలప్రజలు అనుకుంటున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. రామారావు దొంగతనాలపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## కే టి ఆర్ కు ఘన స్వాగతం పలికిన యువ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పోట్రు ప్రవీణ్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 10 :**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ నిన్న తల్లాడ మండల పరిధి మిట్టపల్లి గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ రాయల శేషగిరి విగ్రహ ఆవిష్కరణకు కేటీఆర్ వచ్చిన విషయము పాటకులకు విదితమే అందులో బాగంగా తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) కేటీఆర్ కు గజమాలతో మిట్టపల్లిలో అభిమానుల నడుమ ఘనంగా స్వాగతం పలికారు అంతేకాకుండా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి మాత్రమే విజయం వరుస్తుందని ఆయన జోశ్యం చెప్పారు అంతేకాకుండా కాంగ్రెస్ పాలన సంవత్సరం ఎనిమిది నెలల పాలనలో తెలంగాణ భవిష్యత్తు కార్యచరణ ను రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరు







చూస్తున్నారని ఈ సంవత్సరం ఎనిమిది నెలల కాలంలో ఇప్పటికే ప్రతి ఓటరు కు కాంగ్రెస్ పార్టీ పాలనపై విరక్తి కలిగిందని ఆయన తెలిపారు మరల ఇప్పుడు ఎన్నికలు జరిపిన కూడా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో విజయ దుందుభిని మ్రోగిస్తారని ప్రవీణ్ తెలిపారు కెసిఆర్ విజయాన్ని రాబోవు రోజుల్లో ఎవరు ఆపలేరని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ గురించి పూర్తిగా అర్థమవుతుందని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ పాలన పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తరు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రులు మాజీ శాసనసభ్యులు నాయకులు పోట్లు ప్రవీణ్ అభిమానులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర జవాన్లకు నివాళ్లు అర్పించిన కూలీలు

-భారత సైన్యాన్ని జై జైలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 10) భారతదేశంపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారతదేశం నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూ ర్ లో వీరోచితంగా అసువులు బాసిన అమర జవాన్లకు ఉపాధీ కూలీలు 150 రూపా యలు కూలికి వెళ్ళిన నిరుపేదలు ఘనంగా శనివారం నివాళ్లు అర్పించారు. కారేపల్లి మండలం మాణిక్యారంలో ఉపాధీ పని ప్రాంతంలో కూలీలు యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళ్లు అర్పిస్తూ మౌనం పాటించారు.జై జవాన్ అంటూ నినదించారు. భారతదేశం శాంతి కాముక దేశమని,దేశంలో శాంతికి,ప్రజల ప్రాణాలను హరించే ఎలాంటి ఉగ్రవాదాన్ని సహించకూడదని సీనియర్ మేట్ భూక్యా లక్ష్మన్ అన్నారు.పాకిస్తాన్ చేస్తున్న దుశ్చర్యలను గట్టిగా తిప్పికొడుతున్న భారత్ సైన్యానికి అభివాదం, అభినందనలు మన భారత ఆర్మీ సైన్యానికి ఎలాంటి దెబ్బ తగిలిన 140 కోట్ల ప్రజల అండ ఉంటుందని వారన్నారు. వాళ్ల రక్తాన్ని పాకిస్తాన్ ఒక్కసారి చూపిస్తే మనం రక్తం చిందించైనా వాళ్ల రక్తాన్ని తాగుతామని. మంచికి మంచి చెడుకు చెడు అనే పద్ధతులు ప్రశాంతంగా ఉండాలని చుట్టుపెట్టాలని, ఉగ్రవాదం తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న),పోలేపల్లి రవి,భూక్యా కోటయ్య, రమేష్,ప్రసాద్, భూక్యా హర్ధు,రాంబాబు, గణేష్, తరుణ్, అశోక్ ,సక్రు, వాల్యా ,సైదా,వాచ్య,చిన్న వాచ్య ,ధారావత్ పాపా,ఈదర కోటేశ్వరరావు,పోతర్ల నాగయ్య, మోతుకూరి రామారావు,కునుసోత్ వెంకట్రామ్,జయమ్మ, కల్పన,కవిత, లక్ష్మి, పద్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థగత నిర్మాణానికి పాటుపడదాం

**- బీజేపీ జిల్లా సంఘటన-సంరచన ప్రభారీ పాపారావు పిలుపు**

**- జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావుతో కలిసి సమావేశం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భారతీయ జనత పార్టీ సంస్థగత నిర్మాణానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా సంఘటన సంరచన ప్రభారీ పొనుగోడు పాపారావు పిలుపునిచ్చారు. బీజేపీ సంఘటన-సంరచన కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాపారావు ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. దేశంలో బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంరచన నిర్వహిస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ, మండల కమిటీలతో పాటు బూతు లెవల్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాల్లో 16 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెట్టీ ల్యాబ్స్ మరియు స్మార్ట్ బ్రైన్స్ కు తమ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను శనివారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం మరియు హెచ్. సి. ఎల్., కోఫోర్జ్ వంటి క్లైంట్స్ కలిగిన స్మార్ట్ బ్రైన్స్ లో ఉద్యోగాలు సాధించడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్, డిసి ఆపరేషన్స్ మరియు సర్వీస్ డెస్క్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ల్యాబ్కు గాను 4గురు, స్మార్ట్ బ్రైన్స్ కు 12 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 22 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లైంట్గా ఉన్న జెన్రా ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్రంలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డ

**-హోమియోపతిక్ మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత**



**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్**
రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కర్ణాటక పరిధిలో బెల్గాం నగరంలో గల ఏ.ఎం. షేక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ పీజీ పరిశోధన సెంటర్, లో బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బి.హెచ్.ఎం.ఎస్.) అండర్ గ్రాడ్యుయేషన్ లో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత సాధించారు. హోమియోపతిక్ మెడిసిన్ లో టాపర్ గా నిలిచినందుకుగాను గోల్డ్ మెడల్ తో పాటు, ప్రతిష్టాత్మక డాక్టర్ బత్రాస్ స్కాలర్షిప్ కి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ హోమియోపతి డీన్ శ్రీమతి. డాక్టర్. సహిదా ఎ. శిరసాంగి చేతుల మీదుగా డిగ్రీ పట్టాను మరియు గోల్డ్ మెడల్ ను చరిత అందుకున్నారు. తుమ్మలపల్లి చరిత దివంగత తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు చిన్న కూతురు. ఈమె 2019 సంవత్సరంలో జాతీయస్థాయిలో నీట్ ఎగ్జాం లో ర్యాంక్ సాధించి, కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో బి.హెచ్.ఎం.ఎస్. కోర్సులో జాయిన్ అయింది. తుమ్మలపల్లి చరిత బెల్గాంలో అడ్మిషన్ తీసుకున్న కొద్ది నెలలకే తండ్రి రామారావు అకస్మాత్తుగా మరణించారు. తండ్రి లేని బాధ నుంచి కోలుకొని, తండ్రికిచ్చిన మాటను నిలుపుకొనుటకుగాను మనోధైర్యంతో చదివి అండర్ గ్రాడ్యుయేషన్ నాలుగు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించింది. కాలేజీ చరిత్రలోనే మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రం వారు కాకుండా వేరే రాష్ట్రం వాళ్లు మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించటం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా తుమ్మలపల్లి చరిత మాట్లాడుతూ మేము ఇద్దరం ఆడపిల్లలం అయినా కూడా నా తల్లి,తండ్రి చదువులో మమ్మల్ని బాగా ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండర్ గ్రాడ్యుయేషన్ లో మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించానని, పీజీ పూర్తి చేసి, నా తండ్రి కోరుకున్న విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు తో గోల్డ్ మెడల్ సాధించిన తుమ్మలపల్లి చరితను కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో తల్లి విజయలక్ష్మి తో పాటు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# 48వ డివిజన్‌లో బి ఆర్ ఎస్ అభిమాని అంజయ్య మృతి

**- సంతాపం తెలియజేసిన పార్టీ మాజీ కార్పొరేటర్ తోట రామారావు**



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ ప్రాంత స్థిర నివాసి బి ఆర్ ఎస్ అభిమాని ఆకుల అంజయ్య వృద్ధాప్య సమస్యతో మృతి చెందారు. పార్టీ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు సంతాపం వ్యక్తం చేస్తూ అంజయ్య పార్థివ దేహం పై పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఆ దిశగా వారి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ పార్టీకి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో 75 సంవత్సరాల వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనే వారని కొనియాడారు. కేసీఆర్ ప్రసంగం అంటే వారికి ఎనలేని ప్రాణమని గుర్తు చేస్తూ వారి మరణ వార్త ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని తోట అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ బాధాతప్తమైన కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యుడు వంగాల వెంకట్ అధ్యక్షుడు చేతి కృష్ణ మైనారిటీ నాయకులు బాబా, కిషన్ నాయక్, విప్పా వేణు మోహన్, విజయ్,నవీన్, జహీర్, షమ్మీ,అబ్దుల్, ఖాదర్, యూసఫ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆల యంలో శనివారం ఆలయ అర్చకులు కాశవఝుల .రాము ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహో త్సవం ఐదుగురు దంపతుల చే వేదమంత్రాల నడుమున అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాము మాట్లాడుతూ నరసింహఅవతారము, నారసింహుడు,నృసింహవతారము, నరహరి, నరసింహడు, ఇవన్నీ శ్రీమహావిష్ణువు, నాలుగో అవతారాన్ని వర్ణించి నామములు హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు,సాదు పరిరక్షణ కొరకు,దుష్ట శిక్షణ కొరకు, ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరించారు. అలాంటి అవతారాల్లో 21 ముఖ్య అవతారాలను ఏకవిశాంతి అవతారములు అని, వీటిలో అతి ముఖ్యమైనవి 10 అవతారాలను దశావతారాలు అంటారని,ఈ దశావతారాలలో నాలుగోవ అవతారం నారసింహ వతారం,మహాలక్ష్మిని సంబోధించే శ్రీ పదాని చేర్చి శ్రీ నారసింహుడుని స్మరిస్తారని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# యారగర్ల.పిచ్చయ్య దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
శనివారం ఖమ్మం వి. వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల. హనుమంతరావు పితృమూర్తి యరగర్ల. పిచ్చయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొనీ వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన .తెలంగాణ రాష్ట్ర నాయకులు సాదు.రమేష్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కల్లెం శేష్ రెడ్డి,నవీన్ రఘునాథపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.